ANDHRA JYOTHI

2 MAY 2020

## ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు సమాచారమివ్వండి

### పుదుచ్చేరి సీఎం



వెబ్ పోర్టల్‌ను ప్రారంభిస్తున్న నారాయణసామి

యానాం, మే 1: పుదుచ్చేరి రాష్ట్రం నుంచి విద్య, వైద్యం, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు సమాచారం ఇవ్వాలని సీఎం వి.నారాయణ సామి కోరారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి వెబ్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు **http://welcomeback.py.gov.in** వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలు తెలియజేస్తే రాష్ట్రానికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

PRAJA SAKTHI

2 MAY 2020

## యానాంలో రేషన్ స్టోర్స్ పరిశీలన

ప్రజాశక్తి - యానాం

రేషన్ స్టోర్స్‌ను ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్‌మీనా శుక్రవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మూడు కేజీల పప్పులు పంపిణీని తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్‌పి భక్తవత్సలం, ఎస్ఐలు రాము, రాజు ఉన్నారు.

యానాం : ట్యాక్సీస్టాండ్ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు జి.దుర్గాప్రసాద్ జెండాను ఆవిష్కరించారు



యానాంలో...

ANDHRA PRABHA

2 MAY 2020

## సిబ్బందికి అల్పాహారం పంపిణీ

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో లాక్ డౌన్ నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న 300మంది సిబ్బందికి నల్ల రెసిడెన్షియల్ కాన్సెప్ట్ స్కూల్స్ శ్రీసాయి విద్యా నికేతన్ సంస్థల అధినేత నల్ల నాగబాబు అందజేశారు. స్థానిక పాత బస్టాండ్, వైఎస్ఆర్ విగ్రహం తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు ప్రభుత్వ ఆసుపత్రి , పోలీస్, శానిటరీ తదితర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లా రాము , చిన్ని , తదితరులు పాల్గొన్నారు.

ENADU

2 MAY 2020

**, యానాం :** యానాంలోని 5 వేల మందికి యానాం వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. నల్లం విద్యాసంస్థల అధినేత నాగబాబు లాక్‌డౌన్ విధుల్లో ఉన్న 300 మందికి అల్పాహారం అందించారు.